క్రైమ్ మిర్రర్ THE

Voice of Anti Corruption

హైదరాబాద్
19-11-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 240

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

కోమటిరెడ్డి అటాక్!



నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు

అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావన

గాంధీభవన్ నుంచి సచివాలయం వరకు కలకలం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్ళీ తన నోటికి పని చెప్పారు. సొంత ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిపై అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటుతున్న ప్రజలు సంతోషంగా లేరని.. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లు ఇప్పుడు చక్రం తిప్పుతున్నారని ఆరోపించారు. ఆంధ్ర కాంట్రాక్టర్లను దోపిడీ దొంగలుగా అభివర్ణిస్తూ ప్రభుత్వం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన చెప్పుకోచ్చారు. మనకు మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం లేదని.. పదవులు ఇవ్వకపోయినా

- మిగతా 2వ పేజీలో



సిద్దిపేటలో పొలిటికల్ హై టెన్షన్!

సీఎం రేవంత్ సభకు ముమ్మర ఏర్పాట్లు

ప్రెస్ మీట్ పెట్టి ముందస్తు దాడి చేసిన హరీష్ రావు

సిద్దిపేట పై కాంగ్రెస్ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. గులాబీ పార్టీ కంచుకోటను బద్దలు కొట్టేందుకు వ్యూహాల రూపొందిస్తోంది. అందులో భాగంగా సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు సీఎం రేవంత్. హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట గడ్డపైనే కాంగ్రెస్ జెండాను బలంగా ఎగురవేయాలి అనే లక్ష్యంతో సీఎం రేవంత్ ఈ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సీఎం రేవంత్ నేరుగా సిద్దిపేటలో అడుగుపెట్టడం ద్వారా ప్రతిపక్ష శిబిరంలో రాజకీయ ఒత్తిడి పెంచే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

మిగతా 2,3లో

ఒక్కటైన కేటీఆర్, కవిత!

కవిత సైతం నీటి ఉద్యమాలను నమ్ముకున్నారా? మళ్లీ సెంటిమెంట్ అస్త్రాన్ని బయటకు తీయాలనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. నాగార్జునసాగర్ జలాశయంలో 510 అడుగుల దిగువన సొరంగం తవ్వి.. నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్టు చేపట్టిందని గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా ప్రెస్మీట్లో, టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత సోషల్ మీడియాలో ఒకేసారి ఆరోపణలు చేశారు.



తెలంగాణ నీటి ప్రయోజనాలపై వ్యాఖ్యలు

కృష్ణా జలాల తరలింపు పై ఏపీ పై హాట్ కామెంట్స్

సీఎం రేవంత్ పై ఒకే తరహా విమర్శలు..



తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు

బ్రేక్!

వాయిదా వేయాలని మేధావుల డిమాండ్

రాష్ట్రంలో కరువు పరిస్థితుల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: వచ్చే నెలలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఏపీలో పెట్టుబడుల సదస్సు సక్సెస్ అయిన నేపథ్యంలో తెలంగాణలో సైతం విజయవంతంగా పూర్తి చేసేందుకు నిర్ణయించింది. అయితే ఇప్పుడు మేధావుల రూపంలో

- మిగతా 3వ పేజీలో

'సమ్మక్క- సారక్క' ప్రాజెక్టుకు లైన్ క్లియర్!

నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు చత్తీస్గడ్ రెడీ

రాయపూర్ వెళ్లి అక్కడి ముఖ్యమంత్రితో సీఎం రేవంత్ చర్చలు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది రేవంత్ సర్కార్. ములుగు జిల్లా తుపాకుల గూడెం వద్ద గోదావరి నదిపై నిర్మాణం పూర్తయిన సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటి నిల్వకు మార్గం సుగమం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి చత్తీస్గడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ తో సమావేశం అయ్యారు. బ్యారేజీ నిర్మాణం పూర్తయినందున.. గోదావరి జలాలను నిల్వ చేసేందుకు

- మిగతా 2వ పేజీలో



రేరా కొరడా!

8 రియల్ ఎస్టేట్ కంపెనీలకు భారీ జరిమానా

నిబంధనలు ఉల్లంఘించడంతో చర్యలకు ఉపక్రమణ

సరిదిద్దుకోకపోతే మరింత సీరియస్

- మిగతా 2వ పేజీలో

తెలంగాణలో సంక్షేమ పండుగ!

కోటి కుటుంబాలకు ఐదు లక్షల బీమా

మహిళలకు ఉచిత చీరలు.

నేతన్నలకు ఉపాధి కల్పన ..నేడు సీఎం రేవంత్ శ్రీకారం



తెలంగాణలో ప్రతిష్టాత్మక పథకానికి రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తీసుకొస్తోంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 19న సిద్దిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ పథకం అమలుపై సీఎం కీలక ఆదేశాలు జారీచేశారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి

- మిగతా 2వ పేజీలో

షర్మిల వర్సెస్ సాక్షి!

చంద్రబాబును కలవడంపై అనుచిత కథనం

కుమార్తె వివాహ ఆహ్వానం పై వివాదం

జగన్ పై నిప్పులు చెరుగుతున్న ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : రాష్ట్ర రాజకీయాల్లో సాక్షి పత్రికలో వచ్చిన కథనం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు

3లో



వెనక్కి తగ్గని అనిరుధ్ రెడ్డి!

సొంత ప్రభుత్వం పైనే విమర్శలు

అన్ని శాఖల్లో అవినీతి పెరుగుతోందని వ్యాఖ్యలు

దూకుడు పెంచిన జడ్పీ ఎమ్మెల్యే

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో క్రమశిక్షణ కొరవడుతోంది.

2లో



సిద్దిపేటలో పొలిటికల్ హై టెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

దశాబ్దాలుగా తనకు ఎదురులేని నియోజకవర్గంగా ఉన్న సిద్దిపేటలో సీఎం రేవంత్ సభ నిర్వహిస్తుండడం హరీష్ రావుకు, స్థానిక గులాబీ పార్టీ నాయకత్వానికి టెన్షన్ పెడుతోంది. ఇప్పటికే పలువురు స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతున్న వేళ.. రేవంత్ రెడ్డి సభ వేదికగా కీలక చేరికలు, ప్రకటనలు ఉండే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. గులాబీ పార్టీ శ్రేణుల్లో ఇవి కలవరపాటుకు గురిచేస్తున్నాయి.

సొంత ఇలాకాలో..

సొంత ఇలాకాలో పట్టుకోల్పోకుండా కాపాడుకునేందుకు హరీష్ రావు తన నియోజకవర్గం పర్యటనలను ముమ్మరం చేస్తూ.. క్యాడర్ను అప్రమత్తం చేస్తున్నారు. సీఎం పర్యటనకు ముందే హరీష్ రావు బహిరంగ లేక విడుదల చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రెస్ మీట్ పెట్టారు. సిద్దిపేట అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం



ఉద్దేశపూర్వకంగానే నిలిపివేసిందని మండిపడ్డారు. దుద్దెడ వద్ద రూ.300 కోట్లతో మంజూరైన వెటర్నరీ కాలేజీ ని సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్ కు తరలించుకుపోయారని.. సుమారు రూ.1070 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 87 నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేసి సిద్దిపేట విస్మరించడం పై హరీష్ రావు నిలదీశారు. కొడంగల్ లో తనపై ఉన్న రాజకీయ కక్షను సిద్దిపేట ప్రజలపై చూపించవద్దని.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని వస్తే తానే స్వయంగా బొకే ఇచ్చి స్వాగతం పలుకుతానని సవాల్ చేశారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని..

సిద్దిపేట సభతో గులాబీ పార్టీ కంచుకోటలో కాంగ్రెస్ జెండా ఎగురువేయడంతోపాటు.. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలోని అక్రమాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ నాయకత్వం సిద్ధమవుతోంది. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, నిధుల దుర్వినియోగాన్ని ప్రజల ముందు ఉంచుతామని స్థానిక కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సీఎం రేవంత్ సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా ఏర్పాటు చేస్తుండగా.. హరీష్ రావు ముందస్తు గాడితో ఒక రకమైన పొలిటికల్ హై టెన్షన్ నెలకొంది.

కోమటిరెడ్డి అటాక్!

పర్వాలేదు కానీ మునుగోడు నియోజక వర్గ అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరిం చాలని రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

నిధుల కేటాయింపు పై ఆగ్రహం..: రాష్ట్రంలో ఎంపిక చేసిన కొన్ని నియోజకవర్గాలకే నిధులు కేటాయి స్తున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాలకు ఎలాంటి పక్షపాతం చూపకుండా సమానంగా నిధులు కేటాయించాలని.. మునుగోడుకు అన్యాయం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదు అని.. కురుక్షేత్రమేనని ఆయన హెచ్చరించారు. అదృష్టం బాగుండి ముఖ్యమంత్రి అయ్యావ్ అంతే.. పండబెట్టి తొక్కుతా అనే భాషను పాలకులు మార్చుకోవాలి అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

రాజీ పడనంటూ..: తాను రాహుల్ గాంధీ మనిషినే అయినప్పటికీ తనను గెలిపించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలు, అభివృద్ధి విషయంలో ఎవరితోనూ రాజీ పడే ప్రసక్తి లేదని రాజగోపాల్ రెడ్డి తేల్చి చెప్పారు. గత కొంతకాలంగా నియోజకవర్గ నిధుల విడుదల, పెండింగ్ బిల్లులు, వివిధ పదవుల నియామకాల విషయంలో అసంతృప్తితో ఉన్న ఆయన.. ఇక తగ్గేదే లేదన్నట్టుగా బహిరంగంగానే సవాళ్లు విసరడం గాంధీభవన్ నుంచి సచివాల యం వరకు కలకలం రేపుతోంది.. ముఖ్యంగా సొంత పార్టీ ఎమ్మెల్యే అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఎంతటి తీవ్ర పదజాలాలు వాడడం ఇక తగ్గేదే లేదన్న సంకేతాలు పంపడానికి తెలుస్తోంది.

తీవ్ర అసంతృప్తి..: గత కొంతకాలంగా మంత్రి పదవి పై ఆశలు పెట్టుకున్న రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వంపై కూడా విరుచుకు పడుతూ వచ్చారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని పడగొడతా అని కూడా అన్నారు. కానీ ఎప్పుడూ ఆయనపై క్రమశిక్షణ చర్యలు దిశగా ఆలోచన చేయలేదు. దీంతో ఆయన మరింతగా రెచ్చిపోతున్నారు. గతంలో కొండా సురేఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆమె కుమార్తె అనుచిత వ్యాఖ్యలు చేశారు. నేరుగా ముఖ్యమంత్రి పైనే విమర్శలు ఎక్కుపెట్టారు. దీనిని భాధ్యులను చేస్తూ మంత్రి పదవి నుంచి సురేఖను తప్పించారు. కానీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో మాత్రం ఎందుకో ఉదాసీనత కనబరుస్తున్నారు. దీంతో ఆయన పరిస్థితి రోజురోజుకు శృతిమిస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ హై కమాండ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

రేరా కొరడా!

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: భాగ్యనగరంలో స్థిరాస్తి కొనుగోలు చేయాలనుకునే వారికి తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ప్రాజెక్టుల నిర్మాణంలో తీవ్ర జాప్యం, చట్టబద్ధమైన అనుమతులు తీసుకోకపోవడం, ఒప్పందం ప్రకారం ప్లాట్లు అప్పగించకపోవడం, కొనుగోలుదారుల సొమ్మును తిరిగి చెల్లించకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన ఎనిమిది మంది రియల్ ఎస్టేట్ డెవలపర్లపై తెలంగాణ రేరా కఠిన చర్యలకు ఉపక్రమించింది. కొనుగోలు దారుల ప్రయోజనాలను కాపాడే దిశగా తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు రియల్ ఎ స్టేట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

తాజా చర్యలు ఇవే..: రేరా చర్యల్లో భాగంగా చట్టం -2016 లోని సెక్షన్ 3, నాలుగు నిబంధనలను ఉల్లంఘించిన సనాలి ఐటి పార్క్ సంస్థ పై టీజీ రేరా ఏకంగా 25 లక్షల భారీ జరిమానా విధించింది. 30 రోజుల్లో గా ఈ జరిమానా చెల్లించాలని ఆదేశించడంతోపాటు కీలక నిబంధనలను పెట్టింది. పూర్తిగా క్రయవిక్రయాలు తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. రేరా రిజిస్ట్రేషన్ పొందే వరకు మంచిరేవులలోని తమ అనాధికారిక ప్రాజెక్టు సనాలీ ది ఎడ్జ్ కు సంబంధించిన ఎలాంటి ప్రకటనలు, మార్కెటింగ్, బుకింగ్ లు, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. మిగిలిన ఏడు సంస్థల విషయంలోనూ కొనుగోలుదారులకు పూర్తి ఊరట ఇచ్చింది. వారు చెల్లించిన మొత్తాన్ని వర్తించే వడ్డీతో సహా వెనక్కి ఇవ్వాలని లేదా ప్లాట్లను అప్పగించాలని.

చెల్లింపులపై ఆదేశాలు..: శ్రీ ఆదిత్య స్పేస్ట్రస్.. నిర్మాణ జాప్యం కారణంగా కొనుగోలుదారుడు బుకింగ్ రద్దు చేసుకున్నప్పటికీ డబ్బులు తిరిగి ఇవ్వలేదు. అందుకే 17 లక్షలను వడ్డీతో సహా చెల్లించాలని ఆదేశించింది. త్రిపుర కన్స్ట్రక్షన్స్ చట్టబద్ధమైన అనుమతులు పొందకుండా.. నిర్మాణం ప్రారంభించకుండా ప్లాట్లు అప్పగించడంలో విఫలమైనందుకుగాను రూ.41.85 లక్షల మందితో తిరిగి ఇవ్వాలని స్పష్టం చేసింది. వాసవి రియాల్టర్స్ ఎల్ఎల్పి ప్రాజెక్టు జాప్యం కారణంగా... 2025 ఫిబ్రవరి నుంచి ప్లాట్ ను వాస్తవంగా అప్పగించే వరకు రూ.49.50 లక్షలపై ఏటా 10.85% వడ్డీ చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఎస్వీఎం ఆదిత్య హోమ్స్ అవసరమైన హెచ్ఎండిఏ అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేపట్టినందున రూ.27.16 లక్షలను వడ్డీతో సహా వెనక్కి ఇవ్వాలని ఆదేశించింది. అరైన్ ఎమరాల్డ్ మియాపూర్ కొనుగోలుదారుడికి ప్లాట్ నెంబర్ 52 ను తక్షణమే అప్పగించాలని రేరా ఆదేశాలు జారీ చేసింది. బకాయిల పేరుతో డెవలపర్ డిమాండ్ చేసిన ఆరు లక్షలకు సేల్ అగ్రిమెంట్ లేదా రిజిస్టర్ సేల్ డీడ్ లో ఎలాంటి ఆధారం లేదని రేరా తిరస్కరించింది. బి.వి.ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ చెక్కులు జారీ చేసినప్పటికీ ప్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయకుండా విఫలమైనందుకు గాను ఏడు లక్షల రూపాయల వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. భువన్ తేజ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ మధ్యలో వదిలేసినట్లు గుర్తించిన రేరా 26 లక్షల వడ్డీతో సహా కొనుగోలుదారుడుకి వెనక్కి ఇవ్వాలని ఆదేశించింది.

ఇటీవల సీరియస్ ఆదేశాలు..: ఇటీవల తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ సీరియస్ గా ఉంది. చాలా దూకుడుగా ఉంటూ తీర్పులు ఇస్తోంది. అయితే తాజాగా 8 సంస్థలపై చర్యలకు ఉపక్రమించింది. అథారిటీ ఆదేశాలను పాటించడంలో ఏమాత్రం విఫలమైనా, ఏరా చట్టం 2016 లోని సెక్షన్ 63 కింద సదరు డెవలపర్లపై మరింత కఠిన చర్యలతో పాటు అదనపు జరిమానాలు విధిస్తారు. కొనుగోలుదారులు ఏదైనా ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టే ముందు ఆ ప్రాజెక్టుకు రేరా రిజిస్ట్రేషన్, హెచ్ఎండిఏ లేదా సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయో లేదో ఖచ్చితంగా సరిచూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

తెలంగాణలో సంక్షేమ పండుగ!

(మొదటి పేజీ తరువాయి)

అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా.. ఐదు లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం అని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

పొలిటికల్ గేమ్ చేంజర్ గా..

ఈ బీమా పథకం పొలిటికల్ గా ఒక గేమ్ చేంజర్ అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వేర్వేరుగా అమలవుతున్న అన్ని రకాల ప్రభుత్వ ప్రాయోజిత బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నారు. వాటన్నింటినీ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంతో అనుసంధానించనున్నారు. దీనివల్ల పథకాల అమలులో పారదర్శకత పెరగడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించనుండగా.. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పేరుపై ఈ బీమా నమోదు చేస్తారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు లేని అర్హులైన కుటుంబాలు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

సిద్దిపేట వేదికగా..

సిద్దిపేట వేదికగా ఈ బీమా పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. గ్రామాలు/ పట్టణాల్లోని ప్రతి ఇంటికి ఇందిరమ్మ



కమిటీ సభ్యులు, స్థానిక అధికారులు నేరుగా వెళ్లి లబ్ధిదారుల వివరాలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను సేకరించనున్నారు. లబ్ధిదారుల ఎంపిక, నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నవంబర్ 19 నుంచి ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. సిరిసిల్ల సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నేత కార్మికులతో ప్రత్యేకంగా నేయించిన నాణ్యమైన, ఆకర్షణీయమైన కొత్త డిజైన్ చిలక పచ్చ రంగు, ఎరుపుజరీ అంచు చీరలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సుమారు కోటి మంది మహిళలకు ఒకేసారి పంపిణీ చేయనున్నారు. ఒకవైపు కుటుంబానికి 5 లక్షల బీమా రక్షణ, మరోవైపు మహిళలకు ఉచిత చీరల పంపిణీ, నేతన్నలకు ఉపాధి కల్పనతో నవంబర్ 19న తెలంగాణలో సంక్షేమ పండుగ వాతావరణం నెలకొంది.

'సమ్మక్క- సారక్క' ప్రాజెక్టుకు లైన్ క్లియర్!

వీలుగా ఛత్తీస్గడ్ ప్రభుత్వం తక్షణమే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితుల దృష్ట్యా సాగు, తాగునీటి అవసరాలు పెరిగాయని రేవంత్ వివరించగా.. చత్తీస్గడ్ సీఎం సానుకూలంగా స్పందించారు. ఎన్వోసీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రతిపాదిత స్థలం మార్పు..

సమ్మక్క సారక్క ప్రాజెక్టును మొదటిగా కాంతనాపల్లి వద్ద ప్రతిపాదించారు. అక్కడ 11408 ఎకరాల భూమితో పాటు 17 ఆదివాసీ గ్రామాలు, భద్రత మౌలిక సదుపాయాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉండడంతో.. బ్యారేజీ నిర్మాణాన్ని తుపాకుల గూడెంకు మార్చారు. చత్తీస్గడ్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు ముంపు కోసం తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ లో రూ.9.83 కోట్లు చెల్లించింది. జూలై 30న ఐఐటి ఖరగ్పూర్ తన నివేదికను సమర్పించింది. ఆ నివేదిక ప్రకారం పూర్తిస్థాయి నీటిమట్టం వద్ద చత్తీస్గడ్ పరిధిలో కేవలం 33 ఎకరాలు మాత్రమే గురవుతోందని.. భారీ వరదలు వచ్చినా ప్రభావిత ప్రాంతం 100 ఎకరాలకు మించదని తెలిపింది.

ముంపు సమస్యకు పరిష్కారం..

అయితే ఇప్పుడు చత్తీస్గడ్ నుంచి నిరభ్యంతర పత్రం కావాలి. ఈ బ్యారేజీ ద్వారా కరువు ప్రభావిత, వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించడమే తెలంగాణ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండో దశ ఆయకట్టు స్థిరీకరణ, దేవాదుల ఎత్తిపోతల పథకం, రామప్ప పాకాల లింక్ కెనాల్ కింద లక్షలాది ఎకరాలకు ఈ ప్రాజెక్టు జీవనాడిగా మారనుంది. నిబంధనల ప్రకారం చత్తీస్గడ్ పరిధిలో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అయ్యే పూర్తి ఖర్చును భరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి మరోసారి. ఇప్పటికే ప్రధానికి ఈ పరిస్థితిని వివరించిన సీఎం రేవంత్ స్వయంగా రాయపూర్ వెళ్లి చత్తిస్గడ్ ముఖ్యమంత్రితో చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కారుకు ప్రమాదం

స్వల్ప గాయాలతో బయటపడ్డ నేత

కొత్తూరు బైపాస్ వద్ద కోళ్ల డీసీఎంను వెనుక నుంచి ఢీకొన్న కారు

ప్రమాదంలో వెంకట్ దంపతులకు స్వల్ప గాయాలు

తిరుపతి నుంచి హైదరాబాద్ వస్తుండగా ఘటన

కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయన, ఆయన భార్య స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు బైపాస్ వద్ద బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బల్మూరి వెంకట్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి నుంచి హైదరాబాద్కు తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కొత్తూరు బైపాస్లోని దర్గా చౌరస్తా సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు, ముందు వెళ్తున్న కోళ్ల లోడు డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో కారులో వెంకట్తో పాటు ఆయన భార్య, సోదరుడు చాణక్య, డ్రైవర్ శ్రీకాంత్ ఉన్నారు. ఈ ఘటనలో వెంకట్ దంపతులకు స్వల్ప గాయాలు కాగా, ఆయన సోదరుడు, డ్రైవర్కు కూడా గాయాలయ్యాయి. పెను ప్రమాదం నుంచి అందరూ సురక్షితంగా బయటపడటంతో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

వెనక్కి తగ్గని అనిరుధ్ రెడ్డి!

ముఖ్యంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దూకుడు ఎంత మాత్రం తగ్గడం లేదు. గత కొంతకాలంగా నిధుల విడుదల విషయంలోనూ, పరిపాలనలో జరుగుతున్న లోపాలపైన సొంత ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతూ వస్తున్నారు. తాజాగా ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన అవినీతిపై మరోసారి బహిరంగంగానే బాంబు పేల్చారు. జడ్చర్ల కార్యాలయంలో ఒక వారసత్వ భూమి మ్యూటేషన్ కోసం తాము స్వయంగా ఆదేశించినా అధికారులు పట్టించుకోలేదని.. అదే పనికి 15 వేల రూపాయలు లంచం ఇవ్వగానే క్షణాల్లో ఫైల్ కదిలిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కిందిస్థాయి అధికారులు లంచాలకు మరిగితే తాను మాత్రం ఎంత నిజాయితీగా ఉండి ఏం లాభం అని ఆయన చెప్పుకొచ్చారు. మొన్నటి వరకు ప్రభుత్వ నిర్మాణాలకు సంబంధించిన బిల్లుల విషయంలో బాహటంగా వ్యాఖ్యానించిన ఆయన.. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి లంచం, అవినీతి ప్రస్తావనలు చేస్తుండడం సంచలనంగా మారింది.

అన్ని శాఖల్లో అవినీతి ఉందంటూ..

రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో అవినీతి దందా కొనసాగుతోందని సంచలన ఆరోపణలు చేశారు అనిరుధ్ రెడ్డి. ఐదు లక్షల రూపాయల విలువైన సిమెంట్ రోడ్డు బిల్లుల మంజూరు చేయడానికి అధికారులు 10 నుంచి 20 శాతం వరకు కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. పనులకు ముందే ప్రభుత్వం సీనరేజ్ చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ.. అధికారుల వేధింపులు, కమీషన్ల దాహం తట్టుకోలేక కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ప్రతిరోజు లక్ష నుంచి 2 లక్షల రూపాయల వరకు అక్రమ వసూలు జరుగుతున్నాయని ఆరోపించారు. కిందిస్థాయి యంత్రాంగం చేస్తున్న ఈ లంచగొండితనం వల్ల అంతిమంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని హెచ్చరించారు. పాలకులు ఎంత మంచి చేయాలని ప్రయత్నించినా క్షేత్రస్థాయిలో వ్యవస్థ గాడి తప్పిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా అవినీతి బాగోతాలను మీడియా ప్రతినిధులు వెలికి తీయాలని పిలుపునిచ్చారు. కథనాలు ప్రచురితమైతే సంబంధిత అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు.

నిత్యం అసంతృప్తి..

ఇటీవల అనిరుధ్ రెడ్డి నిత్యం అసంతృప్తి వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల నియోజకవర్గానికి నిధుల విడుదల విషయంలో మంత్రులకే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఇప్పుడు నేరుగా అధికారుల కమీషన్ల దందాను బయట పెట్టడం గాంధీభవన్ లో కలకలం రేపుతోంది. క్రమశిక్షణ కమిటీ పేరుతో పార్టీ నాయకత్వం హెచ్చరికలు జారీ చేస్తోంది. కానీ ఎక్కడా వెనక్కి తగ్గకుండా సొంత ప్రభుత్వంలోని లొసుగులను అనిరుధ్ రెడ్డి ఎండగడుతుండడం ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతుంది.



ఒక్కటైన కేటీఆర్, కవిత!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : ఫర్ డెడ్ స్టోరేజీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా.. రహస్యంగా అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని వీరు నిలదీశారు. తాగునీటి ముసుగులో సాగునీటిని కూడా తరలించే కుట్ర జరుగుతోందని.. ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నా ప్రభుత్వానికి, నిఘా వ్యవస్థకు కనీస సమాచారం లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

ముందస్తు అనుమతితోనే..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందస్తు అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నల్ ప్రాజెక్టును చేపట్టిందా అని కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఏపీ ఎంత భారీ ఎత్తున పనులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస సమాచారం లేదంటే.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హుడు కాదని కవిత ట్వీట్ చేశారు. కృష్ణ బేసిన్ హక్కులను, తెలంగాణ నీతి ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎలాంటి అనుమతులు లేని ఈ అక్రమ ప్రాజెక్టు పనులను అడ్డుకునేలా కేంద్రంపై, కృష్ణ నది యాజమాన్య బోర్డుపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

గతంలోనే అప్రమత్తం..

అయితే ఏపీ ప్రభుత్వం అనుమతులు లేకుండా



ప్రాజెక్టు చేపడుతోందన్న అంశంపై తెలంగాణ నీటిపారుదల శాఖ గతంలోనే అప్రమత్తమయింది. ఎలాంటి అనుమతులు లేకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా గుట్టుగా పనులు చేపడుతున్న ఏపీ తీరని తప్పుపడుతూ కృష్ణా నది యాజమాన్య బోర్డ్ కు, ఏపీ ఈఎన్సీకి తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారికంగా లేఖలు రాసి తన తీవ్ర అభ్యంతరాన్ని నమోదు చేశారు. విభజన చట్టాన్ని ఉల్లంఘించి ఏపీ ప్రాజెక్టులు చేపడితే రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన అధికారిక చర్యలను ఇరిగేషన్ శాఖ ఎప్పటికప్పుడు తీసుకుంటుందని... దీనిపై రాజకీయ లబ్ధి కోసం గులాబీ పార్టీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే సొరంగం తవ్వడం రాత్రికి రాత్రి సాధ్యమేనా.. అసలు కడుతున్న ప్రాజెక్టు ఏమిటి అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు బ్రేక్!

ఈ సమ్మిట్ నిర్వహణపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. డిసెంబరు 7, 9 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను తక్షణమే వాయిదా వేయాలని కోరుతూ 400 మందికి పైగా పౌర సమాజ నాయకులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, విశ్రాంత ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాయడం విశేషం.

ఇప్పటికే భారత్ సమ్మిట్..

పారిశ్రామిక సదస్సుకు సన్నాహక శిబిరంగా తెలంగాణ ప్రభుత్వం భారత్ సమ్మిట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఇది కాస్త రాజకీయ సదస్సుగా మారిపోయింది. కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా ప్రతినిధులు విమర్శలు చేయడంతో పక్కదారి పట్టింది. ఈ తరుణంలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు రంగం సిద్ధం అయింది. ఇంతలోనే మేధావుల ఫోరం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాయడం సంచలనంగా మారుతుంది. ప్రొఫెసర్ శాంతా సిన్హా, విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి, ఈఎన్ఎస్ శర్మ తదితరుల సంతకాలతో కూడిన తెలంగాణ పీపుల్స్ కోయిలేషన్ ఈ లేఖను విడుదల చేసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 365 మండలాలను ప్రభుత్వమే అధికారికంగా తీవ్ర కరువు ప్రాంతాలుగా ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కరువు..

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుర్భిక్షం కొనసాగుతోంది. ప్రజలు గుక్కెడు తాగునీటి కోసం అల్లాడిపోతుంటే.. పాఠశాలలతో పాటు సంక్షేమ హాస్టల్లో మూతపడుతున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీలో 4000 మంది అతిథుల కోసం ఫైవ్ స్టార్ ఆతిథ్యం పేరిట ప్రజాధనాన్ని, నీటితో పాటు విద్యుత్ వృధా చేయడం ఎంతవరకు సమంజసం అని లేఖలో మేధావులు ప్రశ్నించారు. కరువు సహాయక చర్యలపై దృష్టి సారించాల్సిన ఐఏఎస్ అధికారులను, యంత్రాంగాన్ని విదేశీ ప్రతినిధుల సేవలకు మళ్లించడాన్ని తప్పుపట్టారు. ఆడంబర వేడుకలు, సదస్సుల కంటే ప్రజల ప్రాణాలు, జీవనోపాధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ పీపుల్స్ కోయిలేషన్ ప్రత్యేక విజ్ఞప్తి చేసింది. కరువు తీవ్రత దృష్ట్యా తక్షణమే సహాయ చర్యలను ముమ్మరం చేయాలని, పశు గ్రాసం, తాగునీరు, ఉపాధి కల్పన పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి.. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు గ్లోబల్ సమ్మేట్ ను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా..

కానీ తెలంగాణ ప్రభుత్వ వాదన వేరేలా ఉంది. రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 20047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ సదస్సును అత్యంత కీలకంగా భావిస్తోంది. ఇటీవల ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సీఎం రేవంత్.. ఈ గ్లోబల్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత కరువు పరిస్థితుల నేపథ్యంలో పౌర సమాజం వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

అయ్యప్ప భక్తులకు శుభవార్త: చర్లపల్లి, హైదరాబాద్ నుంచి కొల్లాంకు ప్రత్యేక రైళ్లు

శబరిమల మండల మకరవిళక్కు యాత్ర ప్రారంభం

చర్లపల్లి నుంచి కొల్లాంకు ప్రత్యేక రైళ్లు

భక్తులకు రూ. 2 లక్షల ఉచిత బీమా సౌకర్యం

రోజూ 80 వేల మందికే వర్చువల్ దర్శనం

సన్నిధానంలో పోస్టల్ శాఖ ప్రసాదం రవాణా

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో 2026-27 మండల-మకరవిళక్కు యాత్రా సీజన్ వైభవంగా ప్రారంభమైంది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తుండటంతో కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) విస్తృత ఏర్పాట్లు చేశాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ సమీపంలోని చర్లపల్లి నుంచి కేరళలోని కొల్లాం వరకు పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

ఆలయ పూజా సమయాలు

శబరిమల మండల పూజా కాలం నవంబర్ 17 నుంచి డిసెంబర్ 27 వరకు మొత్తం 41 రోజుల పాటు కొనసాగుతుంది. డిసెంబర్ 27న మండల పూజ ముగిసిన తర్వాత ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తారు. అనంతరం మకరవిళక్కు ఉత్సవాల కోసం డిసెంబర్ 30న ఆలయ ద్వారాలు మళ్లీ తెరుచుకుంటాయి. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే మకరజ్యోతి దర్శనం 2027 జనవరి 14న జరగనుంది. అనంతరం జనవరి 20తో ఈ సీజన్ తీర్థయాత్ర ముగుస్తుంది. చర్లపల్లి నుంచి కొల్లాంకు ప్రత్యేక రైళ్లు



షర్మిల వర్సెస్ సాక్షి!

(మొదటి పేజీ తరువాయి)

వైయస్ షర్మిల తన కుమార్తె పెళ్లికి ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు నాయుడును కలవడం పై సాక్షి దినపత్రికలో ఒక కథనం ప్రచురితం అయింది. ఇటీవల హైదరాబాదులో చంద్రబాబును కలిసిన షర్మిల తన కుమార్తె వివాహ శుభలేఖను అందజేశారు. అయితే ఒక్కరోజు విరామం తర్వాత సాక్షి పత్రికలో బాబుతో చెట్టాపట్టాల్ అనే శీర్షికతో ప్రచురితమైన వార్త తీవ్ర వివాదానికి దారితీసింది. ఆదివారం షర్మిల చంద్రబాబును కలిశారు. మంగళవారం ఈ కథనం వచ్చింది. మధ్యలో సోమవారం యాజమాన్య ఉన్నత స్థాయిలో సుదీర్ఘ చర్చలు జరిపి.. జగన్మోహన్ రెడ్డి అనుమతితోనే అత్యంత ఉద్దేశపూర్వకంగా ఈ కథనాన్ని ప్రచురించారు అని స్పష్టంగా అర్థం అవుతుంది.

షర్మిల తీవ్ర ఆవేదన..

అయితే ఈ కథనం శీర్షిక మొదలుకొని.. ప్రతి వాక్యం వరకు ఒక మహిళ నాయకురాలు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉందంటూ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సొంత రక్తం పంచుకు పుట్టిన చెల్లెలిపై.. అందులోనూ ఇంటిలో శుభకార్యం జరుగుతున్న సమయంలో ఇలాంటి రాతలు రాయిస్తారని ఎవరూ ఊహించలేదని సామాన్యులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దివంగత రాజశేఖరరెడ్డి సైతం తన బిడ్డల పెళ్లిళ్లకు చంద్రబాబును ఆహ్వానించారని గుర్తు చేస్తున్నారు షర్మిల మద్దతుదారులు. కేవలం రాజకీయ కక్షతో మానవ సంబంధాలను, సంస్కారాన్ని మంటగలిపారని విమర్శిస్తున్నారు. ఈ ఒక్క కథనం ద్వారా జగన్మోహన్ రెడ్డి రాజకీయ ఆలోచన విధానం, మానసిక స్థితి ఏ స్థాయికి వెళ్ళాయో ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుందని విపక్ష వర్గాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి.

లి సమర్థించుకుంటున్న వైసీపీ..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం ఈ కథనాన్ని సమర్థించుకుంటున్నాయి. ఆ పార్టీ వర్గాలతో పాటు సాక్షి మీడియా ప్రతినిధులు ఈ విమర్శలను భిన్నమైన కోణంలో తిప్పికొడుతున్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీయడం మానేసి.. ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని షర్మిల రాజకీయం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఆమె తరచూ జరుగుతున్న భేటీల వెనుక ఉన్న రాజకీయ సమీకరణలను మాత్రమే తాము ఎత్తి చూద్దామని వైసిపి నేతలు సమర్థించుకుంటున్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు, విశ్లేషణలు సహజమని.. వాటిని వ్యక్తిగత అంశాలకు ముడిపెట్టి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యారోపణలు చేస్తున్నాయి. వావి వరసలు మరిచి, తండ్రి లాంటి వ్యక్తిని కలిస్తే.. వ్యక్తిత్వాన్ని కించపరిచేలా కథనాలు ప్రచురించారని షర్మిల ఇప్పటికే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై షర్మిల సంధించిన సూటి ప్రశ్నలకు జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో.. ఈ వివాదం రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయ సమీకరణలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

డిసెంబర్ 20 నుండి 29 వరకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు

సామాన్య భక్తులకు 92 శాతం దర్శన ప్రాధాన్యత

రూ.2,750 కోట్లతో అలిపిరి వద్ద నూతన యాత్రికుల టౌన్‌షిప్

టీటీడీ ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం ప్రకటన

స్విమ్స్ ఆసుపత్రికి రూ.41.23 కోట్ల ప్రత్యేక గ్రాంటు మంజూరు

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలను కల్పించనున్నారు. పరమ పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ 10 రోజుల వ్యవధిలో మొత్తం 8.34 లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేలా ప్రణాళికలు రూపొందించినట్లు టీటీడీ సాధికారిక మండలి ఛైర్మన్ ముద్దాడ రవిచంద్ర వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సాధికారిక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముద్దాడ రవిచంద్ర మాట్లాడుతూ, వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే అత్యధికంగా 92 శాతం ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలకు సంబంధించిన ఎస్ఎస్‌డీ (ఫూణ) టోకెన్లను ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. తొలి రెండు రోజులు ఎలాంటి సర్వదర్శనం ఉండదని, ఆ తర్వాతి 8 రోజుల పాటు భక్తులకు సర్వదర్శనం అమలు చేస్తామని వివరించారు. భక్తుల సౌకర్యార్థం అలిపిరి--ఎస్వీ జూ పార్క్ రోడ్డు సమీపంలోని టీటీడీ స్థలంలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు రూ.2,750 కోట్లతో అత్యాధునిక యాత్రికుల టౌన్‌షిప్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు డీపీఆర్, డిజైన్ల తయారీ, పర్యవేక్షణ కోసం ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేయాలని బోర్డు నిర్ణయించింది.

GHMC
hmda
Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 గురువారం 19-11-2026

అధికారుల నిర్లక్ష్యం....

ప్లాట్ల యజమానులకు శాపం....

ప్లాట్ల మధ్యలో నుంచి డ్రైనేజీ లైన్ పనులు...తుర్కయంజాల్



క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి ప్రతినిధి : అధికారుల నిర్లక్ష్యం ప్లాట్ల యజమానులకు శాపంగా మారింది. రోడ్డు నుంచి వెళ్లాల్సిన ఎంతర్గత డ్రైనేజీ లైన్ పనులు ప్లాట్ల మధ్యలో నుంచి చేపడుతుండటం వివాదానికి దారితీసింది. జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ మునగనూర్లోనిఅంజనాపురి కాలనీలో ఇటీవల అంతర్గత డ్రైనేజీ లైన్ పనులను చేపడుతున్నారు. ఎన్నో ఎళ్ల నుంచి డ్రైనేజీ లైన్ లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ కాలనీ వాసులు పనులు జరుగుతుండటంతో అంతా సంతోషించారు. కానీ అసులు ట్విస్ట్ ఇక్కడే వచ్చింది. రోడ్డు నుంచి వెళ్లాల్సిన లైన్ను సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్లాట్ల మధ్యలో నుంచి వేస్తుండటంతో అంతా షాక్కు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన ప్లాట్ల యజమానులు కాంట్రాక్టర్పై అగ్రహంవ్యక్తం చేశారు. లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లలో నుంచి ఎలా డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపడుతారని ప్రశ్నించారు. ఈ విషయంపై సర్కిల్ అధికారులను కాలనీ వాసులు నిలదీయడంతో చేసేదేమీ లేక ప్రస్తుతానికి అయితే పనులను నిలిపివేశారు. పనులకు ఎస్టిమేషన్ సమయంలోనే ఇంజనీరింగ్ విభాగం అధికారులు పొరపాటు చేశారని, దీనిపై విచారణ చేపట్టి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



శుభకార్యాలే లక్ష్యంగా

బెదిరింపులు..

20 వేల డిమాండ్.. 4000 వసూలు డయల్ - 112 కు బాధితుల ఫిర్యాదుతో

ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు అరెస్ట్!

డయల్-112కు బాధితుల ఫిర్యాదు

ఎల్బీనగర్ అక్టోబర్ 18(క్రైమ్ మిర్రర్)శుభకార్యాలు,వివాహ వేడుకలనులక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతూ బలవతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు ట్రాన్స్‌జెండర్లను చైతన్యపురి పోలీసులు బుధవారంఅరెస్టు చే సి రిమాండ్‌కుతరలించారు.ఈ మేరకు చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.సైదులువివరాలు వెల్లడించారు.ఈ నెల 18న ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో కొత్తపేటలోని ఓ ఇంట్లో వివాహబరాత్ జరుగుతుండగా ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు అక్కడికి చేరుకుని రూ.20 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు.అడిగినంత డబ్బు ఇవ్వకపోతే మరికొంత మందిని పిలిపించి ఇంటిగేటు వద్ద న్యూసెన్స్ సృష్టిస్తామని బెదిరించారు. దీంతో భయాందోళనకుగురైన బాధితులు వారికి రూ.4 వేలు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం బాధితులు డయల్-112కు నమాచారం అందించడంతోవెంటనే స్పందించిన చైతన్యపురి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారిపై కేసు నవోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు, న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

బెదిరింపులకు భయపడొద్దు.. పోలీసులకు ఫిర్యాదు చేయండి

ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కె. సైదులు మాట్లాడుతూ వివాహవేడులు,శుభకార్యాలు, దుకాణాల ప్రారంభోత్సవాల సమయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వెంటనే డయల్-112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గతంలో ఇలాంటి వేధింపులకు గురైన వారు కూడా చైతన్యపురిపోలీసులను సంప్రదించాలని,ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసాఇచ్చారు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చౌడాపూర్ మండలానికి నూతన పీఏసిఎస్ మంజూరు హర్షణీయం

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బి రాము




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలానికి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో పట్ల చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బి.రాము హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇన్ని రోజులుగా చౌడాపూర్ మండల రైతులు సొంత సొసైటీ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రుణాల కోసం, ఎరువుల కోసం పక్క మండలాలకు వెళ్ళాల్సి వచ్చేదని అన్నారు.ఇప్పుడు మన మండలానికి నూతన పిఎసిఎస్ కార్యాలయం రావడంతో రైతుల కల నెరవేరిందని, ఇక నుంచి రైతులు తమ మండలంలోనే రుణాలు,ఎరువులు, విత్తనాలు పొందవచ్చని వారు తెలిపారు. చౌడపూర్ మండలంలో నూతన పిఎసిఎస్ కార్యాలయం మంజూరు కోసం కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి,సహకార శాఖ మంత్రికి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి,చౌడాపూర్ మండల రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇది కేవలం ఒక సొసైటీ కాదు, చౌడాపూర్ మండల రైతులకు ఒక భరోసా అని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మండలంలోని ప్రతి రైతు కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని రాము అన్నారు.

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నీ సంస్థగతంగా బలోపేతం చేద్దాం..

26 న ఎంఎస్ఎఫ్ వికారాబాద్ జిల్లా మహా సభ జయప్రదం చేద్దాం

ఎమ్మార్పీఎస్ పూడూరు మండల ఇంచార్జ్ గంజాయి యేసు మాదిగ



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ నీ సంస్థగతంగా బలోపేతం చేద్దామని ఈనెల 26న వికారాబాద్ లో జరిగే ఎంఎస్ఎఫ్ మహాసభను విజయవంతపు చేద్దామని ఎమ్మార్పీఎస్ పోడూరు మండల ఇన్చార్జి గంజాయి యేసు మాదిగ సూచించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో బుధవారం (ఎంఎస్ఎఫ్) మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల నాయకుల సమావేశం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జి శివాజీ రావణ్ పాల్గొన్నారు.. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎంఎస్ఎఫ్ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) నీ అన్నీ గ్రామ మండల స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపెంత చేయడం మన అందరి బాధ్యత అన్నారు.నూతన తరానికి ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని మాదిగలకు జరుగుతున్న వివక్షతను, దండోరా పోరాటాన్ని వివరించి జాతి ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 26న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోయే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా మహా సభను భారీ స్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


ఎంఎస్ఎఫ్ పూడూరు మండల నూతన కమిటీ ఎన్నిక

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ పూడూరు మండల నూతన కమిటీని ఎన్నిక చేశారు. మండల అధ్యక్షుడిగా మంచంపల్లి యాదయ్య మాదిగ,అధికార ప్రతినిధి సి హెచ్ చరణ్ మాదిగ,ఉప అధ్యక్షుడు సృజన మాదిగ,ప్రధాన కార్యదర్శి సాక్షి మాదిగ, కార్యదర్శి సాంబ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా చేర్చిత్ బాబు, భాను చందర్ మాదిగ, జాస్మిన్ మాదిగ, గ్రేసి మాదిగ,నికిత మాదిగ, జోసెప్ మాదిగ, ఆనంద్ మాదిగ,లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, పరిగి ఇంచార్జి రవి కుమార్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు నరేష్ మాదిగ, మేడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు శేషి కుమార్ మాదిగ, కడుమూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్ మాదిగ, ఎంఆర్ పిఎస్ నాయకులు యాదయ్య మాదిగ, ప్రసాద్ మాదిగ, నరేష్ మాదిగ, సాంబ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తెల్లజొన్న విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలిచి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం(టిఆర్వికె), పరిగి వారి ఆధ్వర్యంలో ఐసిఏఆర్--భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ సౌజన్యంతో రైతులకు తెల్లజొన్న సూటి రకం (వెరైటీ) విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 50 మంది రైతులకు తెల్లజొన్న విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి నస్కల్ అశోక్ చంద్రయ్య,సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్ పేట్ లో బడంగ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారి అశోక్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించిన రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బాలాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, గట్టు బాలకృష్ణ, వెంకటేష్ గౌడ్, గిరి ముదిరాజ్ తదితరులు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)


యాసీన్ ప్రైమ్ హాస్పిటల్‌ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాసీన్ ప్రైమ్ హాస్పిటల్ ను బుదవారం పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే గారు ఆసుపత్రిని ప్రారంభించి, ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆసుపత్రి యాజమాన్యం ఎమ్మెల్యే టిఆర్ఆర్ ను ఘనంగా సన్మానించి, కార్యక్రమానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణ, బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

గండిపేట(క్రైమ్ మిర్రర్): చిన్న పిల్లల రక్షణ, బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడీఎస్ సూపర్ వైజర్ శారదా తెలిపారు. బుధవారం ఐసి డీ ఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో వీసీపీసీ (గ్రామీణ చిన్న పిల్లల సంరక్షణ కమిటీ) కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చిన్న పిల్లల సంరక్షణ, వారి హక్కులను కాపాడటం, బాల్య వివాహాల నివారణ ఇతర అంశాలపై వివరించారు. బాలల హక్కులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహమ్మద్ నబి, అస్లమ్ , ఇక్బాల్, ఐసీడీఎస్ ఐ సి పి ఎస్ సిబ్బంది అశ్విత ఎన్ జీ ఓ మమత, అంగన్వాడీ టీచర్ ఆర్. ఇందిరా తల్లులు జాన్సీరణి, ఆశ వర్కర్ పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 19-11-2026
5

దళిత జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం

- డిజెఎఫ్ వ్యవస్థాపకులు కాశపోగు జాన్
- అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్
- ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలి
- దళిత జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- ఆరోగ్య భద్రత, పిల్లల విద్యకు ప్రభుత్వ సహకారం అందించాలి
- జర్నలిస్టుల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలి
- కాశపోగు జాన్ ప్రవేశపెట్టిన పలు కీలక తీర్మానాలు
- రాష్ట్రవ్యాప్తంగా భారీగా తరలివచ్చిన దళిత జర్నలిస్టులు
- జర్నలిస్టుల సమస్యలపై మహాసభలో విస్తృత చర్చ
- హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపు







పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హాల్‌లో దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో దళిత జర్నలిస్టులు తరలివచ్చి మహాసభల్లో పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, వృత్తిపరమైన భద్రత, సామాజిక గౌరవం తదితర అంశాలపై మహాసభలో విస్తృతంగా చర్చించారు. దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు. డీజేఎఫ్ వ్యవస్థాపకులు కాశపోగు జాన్ వివిధ అంశాలపై తీర్మానాలను ప్రవేశపెట్టి, దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. జర్నలిజం రంగంలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివక్ష, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ భద్రత లేమి, ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ ఫలాలు అందకపోవడం వంటి అంశాలను మహాసభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ మహాసభకు సంగారెడ్డి జిల్లా డీజేఎఫ్ అధ్యక్షుడు రామిని అశోక్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకూర్ దేవిడ్, వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఏఐఎస్ఎస్‌డీ మాజీ అధ్యక్షుడు సాయంమోళ్ల చంద్రయ్య, ముప్పారం ప్రకాశం తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. దళిత జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధన, సంఘం బలోపేతం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం వ్యక్తిగత సమస్యలుగా కాకుండా సామాజిక, వృత్తిపరమైన అంశాలుగా గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మహాసభలో వక్తలు అభిప్రాయపడ్డారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసే అక్రిడిటేషన్ కమిటీల్లో దళిత జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అర్హులైన దళిత జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలని, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు విద్యా సహాయం అందించాలని కోరారు. జర్నలిస్టుల రవాణా సౌకర్యాలు, ఆర్థిక భద్రత, కుటుంబ సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న దళిత జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవం, భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. జర్నలిజాన్ని వృత్తిగా కొనసాగిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర సంక్షేమ విధానం రూపొందించాలని కోరారు. ఈ సందర్భంగా కూన వేణు, కొండపురం జగన్, ఎడిటర్ జి. హనుమాన్ గౌడ్‌తో పాటు వివిధ జిల్లాల డీజేఎఫ్ అధ్యక్షులు, నాయకులు, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన దళిత జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహాసభల ముగింపులో సంగారెడ్డి జిల్లా డీజేఎఫ్ కార్యదర్శి ముక్కగల్ల యాదన్న వందన సమర్పణ చేశారు. దళిత జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఈ మహాసభ పిలుపునిచ్చింది.



శివాలయ నిర్మాణానికి విరాళం అభినందనీయం

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పీరంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి ఆర్థికంగా విరాళం అందించడం హర్షించదగ్గ విషయమని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య అన్నారు. గ్రామంలోని కూర యాదమ్మ 51 సిమెంటు బస్తాలను విరాళంగా అందించి తన భక్తి భావాన్ని సేవా గుణాన్ని చాటుకున్నారని వారు సూచించారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ఆయన ఆకాంక్షించారు. దైవభక్తితో పాటు గ్రామ అభివృద్ధి పై ఉన్న మమకారంతో కూర యాదమ్మ శివాలయ నిర్మాణానికి భారీ విరాళం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి ఇటువంటి దాతల సహకారం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. దైవచింతనలు సమాజానికి సేవ చేయాలని ఆలోచనతో ముందుకు రావడం కూర యాదమ్మను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలు అందరికీ గ్రామ ప్రజలకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త న్యూస్ రిపోర్టర్ రమేష్, యువకులు మెరుగు కృష్ణ, పినేమోని. చెన్నయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దోమ ఎస్ బిఐ బ్యాంకులో సిబ్బంది కొరతతో ప్రజల అవస్థలు

ఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్షులు బొంపల్లి వెంకట్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో ఉన్న సిబ్బంది కొరతతో చాలామంది ఖాతాదారులు ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ ఎస్బిఐ బ్యాంకులో సరియైన సిబ్బంది లేక సామాన్య ప్రజలు ఖాతాదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వివిధ గ్రామాల నుంచి బ్యాంకు పనుల మీద వచ్చిన ప్రజలకు సక్రమంగా పనులు కావడం లేదని గంటల తరబడి వేచి చూసిన పనులు పూర్తి కావడంలేదని వారు పేర్కొన్నారు. తక్షణమే బ్యాంకులు సరిపడ సిబ్బందిని నియమించాలని, అలాగే దోమ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, మేనేజర్ ను మార్చి సమర్థుడైన బ్యాంక్ మేనేజర్ ను నియమించాలని, అధికారులకు సూచించారు. నిత్యం బ్యాంకు పనుల మీద వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే ఎమ్మార్పీఎస్ తరపున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల :వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్పల్లి రాజన్న ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ విద్యార్థులకు ఒక రోజు పూర్తి బాధ్యతలను తీసుకొని పాఠాలు బోధించారని, విద్యార్థులకు పాఠాలు బోధించడంలో ఎంతో కృషి ఉంటుందో వారికి అర్థమై ఉండవచ్చని వారు సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బి.ఈశ్వర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా రోహిత్,విద్యాధికారిగా కార్తీక్,పూర్తి బాధ్యతలు నిర్వహించారు.మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా పాఠాలను బోడిస్తూ వారి యొక్క సూచనలను విద్యార్థులకు తెలియజేశారని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఒక్కరోజు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పూర్తి బాధ్యతలు నిర్వహించడం కాకుండా పట్టుదలతో చదివి కష్టపడి మీరు కన్న కలలను మీ జీవితంలో చిరస్థాయిగా ఉండేలా కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు.మీ తల్లిదండ్రులు పడిన కష్టాలను ఒక్కసారిగా మీరు గుర్తు చేసుకొని విద్యను అభ్యసించాలని తెలిపారు. ముఖ్యంగా 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో అదేవిధంగా జిల్లాస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మంచి ఉపన్యాసాలను,సంస్కృతిక కార్యక్రమాలను చేస్తూ అందర్నీ అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,హాస్టల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన బొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాకలి ఆంజనేయులు కుమార్తె నిశ్చితార్థ వేడుకలలో కుల్కచర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి నూతన జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ కన్వెన్షన్ హాల్ ఓనర్ జనార్దన్ రెడ్డి, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లి చంద్రయ్య, యువ నాయకులు ఘణపూర్ బుచ్చిరెడ్డి, చౌదర్పల్లి కిష్టయ్య కనకం బచ్చన్న, రాములు, వెంకట్ రాములు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్, మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

కైలాసగుట్ట అభివృద్ధికి సుంకిరెడ్డి చేయూత

భక్తుల సౌకర్యార్థం సొంత ఖర్చులతో రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన కైలాసగుట్టపై తన సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. కైలాసగుట్టను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు రాత్రి వేళల్లో వెలుతురు సమస్య తలెత్తకుండా, గుట్ట పరిసర ప్రాంతాలు ప్రకాశవంతంగా ఉండేలా ఈ లైట్లను ఏర్పాటు చేశారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి సొంత నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కైలాసగుట్ట అభివృద్ధికి భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. కైలాసగుట్టపై హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పట్ల కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధిపై శ్రద్ధ చూపుతూ భక్తుల అవసరాలకు అనుగుణంగా సొంత నిధులతో సదుపాయాలు కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురం శేఖర్ రెడ్డి, బావాండ్ల మధు, సూరం తిరుపతి రెడ్డి, రఘు యాదవ్ స్వామి, కుడుముల శేఖర్ రెడ్డి, సాధు మురళీధర్ రెడ్డి, సురేష్ గౌడ్, వేణుగోపాల్, దామర్ల శేఖర్, పురం మహేశ్వర్ రెడ్డి, బాలరాజు యాదవ్, బాలయ్య, దేశం శ్రీనివాసులు, రవి, పుమాల్, సాయి, సందీప్, ఉపేందర్ రెడ్డి, శివ తదితరులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 గురువారం 19-11-2026

కోదాడలో ఈ నెల 20 నుంచి 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం..

ఏర్పాట్లు పరిశీలించిన శ్రీకృష్ణ జ్యోతి జ్ఞాన స్వరూపానంద స్వామీజీ..

లోక కల్యాణం కోసం విశ్వశాంతి మహాయాగ మహోత్సవం....స్వరూపానంద స్వామీజీ..

కోదాడ నవంబర్ 18 (క్రైమ్ మిర్రర్): కోదాడ పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డు సమీపంలోని వంటిపులి గోపయ్య గ్రౌండ్ మైదానంలో ఈ నెల 20 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు వజ్రశాంతి మహాయాగ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 93వ విశ్వశాంతి మహాయాగంగా నిర్వహించనున్న ఈ మహోత్సవం శ్రీకృష్ణ జ్యోతి జ్ఞాన స్వరూపానంద స్వామీజీ యాగ కమిటీ ఆధ్వర్యంలో జరగనుంది. ఈ మహా యాగశాలలో 500 మంది రుత్వికులు పాల్గొంటున్నట్టు స్వామి వారు తెలిపారు .ఈ సందర్భంగా ఆదివారం స్వామీజీతో పాటు మహాయాగ నిర్వాహకులు యాగం నిర్వహించనున్న మైదానాన్ని సందర్శించి, అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. యాగశాల నిర్మాణం, భక్తుల రాకపోకలు, పూజా కార్యక్రమాల నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ మహాయాగం ద్వారా లోక కల్యాణం, విశ్వశాంతి, సకల జనుల సుఖసంతోషాలు, ప్రకృతి సమతుల్యత, సమాజ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, యజ్ఞయాగాదులు, పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 20న ప్రారంభమై డిసెంబర్ 6వ తేదీ వరకు కొనసాగనున్న మహాయాగానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇంతటి విశిష్టమైన ఆధ్యాత్మిక మహోత్సవంలో భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందాలని, మహాయాగాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.







అయ్యప్ప పడి పూజకు పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు

హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మి దంపతులు

**చండూరు, క్రైమ్ మిర్రర్ఃఃః

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 19-11-2026
7

భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు న్యాయపరమైన చిక్కులు!

సభ్యత్వ నమోదు కమిటీకి ఎన్నికల నిర్వహించే అధికారం లేదంటున్న వ్యాపారులు

రూ.5.50 లక్షల సభ్యత్వ రుసుము లెక్కలపై ఆరా..

న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వైనం?

ముందస్తు కేవియట్ దాఖలుపై వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చ



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 18: భద్రాచలం 'శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్' ఎన్నికల నిర్వహణ వివాదం ముదిరి న్యాయస్థానానికి చేరడంతో ఎన్నికల ప్రక్రియపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు సభ్యత్వ నమోదు కమిటీ నోటిఫికేషన్ జారీ చేయగా, ఆ కమిటీకి ఎన్నికలు జరిపే చట్టబద్ధమైన అధికారం లేదంటూ పలువురు వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సభ్యత్వ నమోదులో అవకతవకలు జరిగాయని, వసూలైన నిధుల విషయంలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ కొందరు వ్యాపారులు కోర్టు మెట్లెక్కడంతో పట్టణ వ్యాపార వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

ఎనిమిదేళ్లుగా ఎన్నికలకు దూరం.. కొత్త కమిటీ ఏర్పాటు

భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. 2016లో ఎన్నికైన కమిటీ పదవీకాలం 2018తో ముగిసినప్పటికీ, వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన జరిగింది. దీంతో పాత కమిటీ స్థానంలో కొత్త వ్యవస్థను తీసుకురావాలనే ఉద్దేశంతో 2025లో పట్టణ వ్యాపారుల భాగస్వామ్యంతో 'శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్' పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో చారుగుల దేవిప్రసాద్, చారుగుల శ్రీనివాస్, కుడిచేటి శ్రీనివాస్, చెరుకూరి మల్లికార్జునరావు, బచ్చు శ్రీను, ఎస్.కె. సలీం, పద్మనాభుని రవి సభ్యులుగా ఉన్నారు. అనంతరం వ్యాపారులందరికీ సభ్యత్వం కల్పించేందుకు ప్రత్యేకంగా 'సభ్యత్వ నమోదు కమిటీ'ని ఏర్పాటు చేశారు. అయితే, ఈ కమిటీ పరిధి, అధికారాల విషయంలోనే ప్రస్తుతం వివాదం రాజుకుంది.

రూ.5.50 లక్షల సభ్యత్వ రుసుము ఎక్కడ?

పట్టణంలోని సుమారు 1,100 మంది వ్యాపారుల నుంచి సభ్యత్వ రుసుము కింద మొత్తం రూ.5.50 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ నిధులను చట్టబద్ధంగా రిజిస్టర్ అయిన కమిటీ బ్యాంకు ఖాతాలో జమ చేయకపోవడంపై వ్యాపారులు మండిపడుతున్నారు. నగదు లావాదేవీలకు సంబంధించి ఎలాంటి లెక్కలు చెప్పకుండా, సభ్యత్వ నమోదు కమిటీనే ఎన్నికల కమిటీని ప్రకటించి ఈ నెల 29న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరిగిన సమావేశంలో సభ్యత్వ రుసుము లెక్కలపై ప్రశ్నించిన వ్యాపారుల గొంతు నొక్కే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి.

న్యాయస్థానంలో పిటిషన్..
ముందస్తు కేవియట్‌పై అనుమానాలు

రిజిస్టర్ అయిన అసలు కమిటీకి సంబంధం లేకుండా మరో కమిటీ ఎన్నికలు నిర్వహించడం, నిధులను కమిటీ ఖాతాలో జమ చేయకపోవడంపై అభ్యంతరం తెలుపుతూ పలువురు వ్యాపారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సంబంధిత కమిటీకి కోర్టు నుంచి నోటీసులు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా కోర్టుకు వెళ్తే తమ వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వవద్దంటూ ఓ వర్గం హైకోర్టుతో పాటు జిల్లా కోర్టులోనూ ముందస్తుగా 'కేవియట్' దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. వివాదం తలెత్తకముందే కేవియట్ వేయడంపై వ్యాపారులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు, లెక్కల విషయంలో పారదర్శకంగా ఉంటే ముందస్తు కేవియట్ ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు సోషల్ మీడియాకే పరిమితమైన ఈ వివాదం కోర్టుకు చేరడంతో, ఈ నెల 29న ఎన్నికలు సజావుగా జరుగుతాయా? లేక న్యాయపరమైన చిక్కులతో మరోసారి వాయిదా పడతాయా? అన్నది వేచి చూడాలి.

నల్లవల్లి రైతుల భూముల పరిరక్షణకు అండగా ఆదర్శ్ రెడ్డి



రైతుల న్యాయపోరాటానికి ఆర్థిక సహాయం.. భూసేకరణపై న్యాయస్థానం స్టే ఉత్తర్వులు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18: పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ రైతుల భూముల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి అండగా నిలిచారు. టీజీఐఐసీ భూసేకరణకు సంబంధించి వ్యవసాయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు తమ భూములను కాపాడుకునేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. రైతుల తరఫున న్యాయపోరాటం కొనసాగించేందుకు అవసరమైన న్యాయవాది ఫీజులను ఆదర్శ్ రెడ్డి అందించి ఆర్థికంగా సహకరించారు. ఆయన అందించిన సహకారంతో రైతులు న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించి భూసేకరణపై స్టే ఉత్తర్వులు పొందారు. దీంతో నల్లవల్లి గ్రామంలోని సంబంధిత భూముల సేకరణ ప్రక్రియను టీజీఐఐసీ నిలిపివేసింది. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతుల భూములను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని, రైతుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు తాము ముందుంటామని భరోసా ఇచ్చారు.

ఆరాంఘర్ బ్రిడ్జి వద్ద కత్తితో బెదిరించి మొబైల్ దోపిడీ..

రెండు గంటల్లో నిందితుల అరెస్ట్



గండిపేట(క్రైమ్ మిర్రర్): ఆరాంఘర్ బ్రిడ్జి సమీపంలో కత్తితో బెదిరించి మొబైల్ ఫోన్ దోపిడీకి పాల్పడిన ఇద్దరు యువకులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఘటన జరిగిన రెండు గంటల్లోనే పట్టుకున్నారు. దోపిడీ సమయంలో బాధితుడిపై దాడి చేయడంతో అతని చేతికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. నవంబర్ 18న ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న కొల్లోజు శ్రీకాంత్ (38) ఆరాంఘర్ వద్ద బస్సు దిగాడు. అనంతరం దుర్గానగర్ వైపు ఉన్న బ్రిడ్జి సమీపంలోని వాష్‌రూమ్‌కు వెళ్లి తిరిగి ఆరాంఘర్ బస్ స్టాప్ వైపు నడుచుకుంటూ వస్తుండగా, సుమారు 20 నుంచి 22 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు గుర్తుతెలియని యువకులు వెనుక నుంచి వచ్చి ఆయనను అడ్డగించారు. కత్తి చూపించి మొబైల్ ఫోన్ ఇవ్వాలని బెదిరించగా, బాధితుడు నిరాకరించడంతో దుండగులు అతనిపై దాడి చేసి బలవంతంగా వన్‌ప్లస్ మొబైల్ ఫోన్‌ను లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో కత్తితో దాడి చేయడంతో శ్రీకాంత్ ఎడమ చేతికి రక్తగాయమైంది. దోపిడీ ఘటనతో భయాందోళనకు గురైన బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన ప్రాంతంలో వివరాలు సేకరించి, నిందితుల గుర్తింపు కోసం చర్యలు చేపట్టిన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేవలం రెండు గంటల్లోనే ఇద్దరు నిందితులను పట్టుకున్నారు.

నార్సింగి సర్కిల్ కార్యాలయంలో పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీ



గండిపేట్‌క్రైమ్ మిర్రర్: నిరుపేద వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం ద్వారా అర్హులైన మహిళలకు నూతనంగా వితంతు పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో మణికొండ--నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని నూతన పెన్షన్ లబ్ధిదారులకు నార్సింగి సర్కిల్ కార్యాలయంలో పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని అర్హులైన వితంతు పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ముఖ్యంగా భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు వితంతు పెన్షన్లు కొంతమేర ఆర్థిక తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంక్షేమ పథకాల అమలులో అర్హులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, ఈ. గంగాధర్ రావు, శివగంగ తదితరులు పాల్గొన్నారు.



కలంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవభూమి విలేకరి నరసింహారెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల పరామర్శ

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18: ప్రజల పక్షాన నిలబడి, వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య గొంతు నొక్కడమేనని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు అన్నారు. జిన్నారం మండలం బొల్లారం జీహెచ్ఎంసీ పరిధిలో మంగళవారం విధి నిర్వహణలో ఉన్న నవభూమి విలేకరి నరసింహారెడ్డిపై కొందరు దుండగులు దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు బుధవారం బాధిత జర్నలిస్టు నరసింహారెడ్డిని పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు బాధిని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం, జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. వార్తల సేకరణలో భాగంగా నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న మీడియా ప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వెంటనే కేసులు నమోదు చేసి, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. బాధిత జర్నలిస్టుకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, జర్నలిస్టుల హక్కులు, భద్రత కోసం తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు స్పష్టం చేశారు.

అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ సమానత్వంపై అవగాహన



గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో జెండర్ ఇక్వాలిటీ ఫోర్ట్ పోలియోలో భాగంగా డిజిటల్ సమానత్వం కార్యక్రమం క్యాంపెయిన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ప్రారంభించారు. క్యాంపెయిన్‌లో ప్రతి సంవత్సరం ఒక అంశంలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ సంవత్సరం డిజిటల్ సమానత్వం అనే అంశంపై కార్యక్రమాల ద్వారా పోస్టర్ తయారీ, క్వీజ్, ర్యాలీ, అవగాహన కల్పించారు. ఈ క్యాంపెయిన్ నవంబర్ 17వ తేదీ నుంచి నవంబర్ 25వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. లింగ సమానత్వాన్ని పెంపొందించడంలో భాగంగా డిజిటల్ సమానత్వం అవసరం అని తెలియజేయడం కోసం ఈ సంఘం, పాఠశాల, కుటుంబం మద్దతు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులు వేసిన డ్రాయింగ్ పోస్టర్‌లను డిస్‌ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయిప్రసాద్, సుజాత, కష్ణవేణి, ప్రతినిధులు నాగమణి, యమున తదితరులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 గురువారం 19-11-2026



పేదల సంక్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

చేయూత పెన్షన్ పథకం ద్వారా 4,392 మంది లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్స్ ను అందచేసిన ఎమ్మెల్యే, అధికారులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): పేదల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాలకు చెందిన 4,392 మంది లబ్ధిదారులకు బుధవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో చేయూత పెన్షన్స్ ప్రొసిడింగ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు, నా అనేవాళ్ళు లేని వారి కోసం ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తూ వారికి అండగా నిలుస్తుంది అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఇప్పటికే వేల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని అదనంగా 4, 392 మందికి ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు , తెల్ల రేషన్ కార్డులు, ఉపాధి కోసం రుణాలు , మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇలా అనేక పథకాలను చేపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ బొమ్మ రాములు లు మాట్లాడుతూ, అత్తాపూర్ సర్కిల్ లో 1,901 మందికి, రాజేంద్రనగర్ సర్కిల్ లో 771, నార్సింగి లో 281, మనికొండ లో 263, శంషాబాద్ మండలంలో 652, శంషాబాద్ పట్టణంలో 524 మందికి నూతనంగా పెన్షన్ ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లోకపెద్ద మల్లారెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ లు స్వాతీ, యుగంధర్ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..

ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలి



గండిపేట(క్రైమ్ మిర్రర్): యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. గండిపేటలోని ఎక్సెన్సీయా జూనియర్ కాలేజీలో కళాశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ పి. ఆంజనేయులు, ఎస్సైలు ఏ. రాజేష్ గౌడ్, ఎల్. గంగ నరసయ్య హాజరై విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం గురించి వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల చదువు, ఆరోగ్యం, ఆలోచనా విధానం, వ్యక్తిగత జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా క్రీడలు, వ్యాయామం, విద్య, సామాజిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిసెంబర్ 13న నిర్వహించనున్న డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ అవేర్‌నెస్ 5కె, 10కె రన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పోలీసు అధికారులు కళాశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం, యువతలో ఆరోగ్యంపై అవగాహన, ఫిట్‌నెస్ ప్రాధాన్యతను చాటడమే ఈ రన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలని, ఆరోగ్యకరమైన హైదరాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

పోలీసుల మానసిక ఆరోగ్యానికి మైండ్ పవర్ శిక్షణ

ఒత్తిడిని జయించి... భావోద్వేగ సమతుల్యతతో విధులు నిర్వహించేలా మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమం

ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో విజయవంతంగా ముగిసిన సైకాలజీ వర్క్‌షాప్








గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రజల రక్షణే లక్ష్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసుసిబ్బంది మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సై ?థర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక మనోవిజ్ఞాన(సైకాలజీ) శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. నవంబర్ 16వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు 65 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీ సివి ఆనంద్ దార్శనికత, పోలీసు సిబ్బంది సాంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మార్గదర్శకత్వంలో ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా భద్రత వంటి బాధ్యతల నిర్వహణలో పోలీసు సిబ్బంది ఎదుర్కొనే తీవ్రమైన పని ఒత్తిడి, మానసిక సంఘర్షణలు, భావోద్వేగ సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేలా వారికి ఆచరణాత్మక మానసిక మెళకువలను అందించారు. ప్రముఖ మనోవిజ్ఞాన నిపుణులతో శిక్షణ హైదరాబాద్‌లోని గచ్చిబౌలికి చెందిన క్రాంతి సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్‌కు చెందిన నలుగురు నిపుణులు ఈ శిక్షణా తరగతులను నిర్వహించారు. వారిలో రిటైర్డ్ ఐపీఎస్, క్లినికల్ సైకాలజిస్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కాంతారావు, కౌన్సెలింగ్ సైకాలజిస్టులు డాక్టర్ సురేష్ కె.వల్లూరి, కె.కష్టయ్య, డాక్టర్ పి. చైతన్య లక్ష్మి పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కోర్సు ముగింపు సమావేశానికి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డి.మురళీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కోర్సు డైరెక్టర్‌గా అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జి.కవిత పర్యవేక్షించగా, కోర్సు కోర్డినేటర్‌గా డీఎస్పీ భాస్కర్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. ప్రజల భద్రత కోసం పని చేసే పోలీసు సిబ్బంది మానసికంగా ఆరోగ్యంగా, భావోద్వేగపరంగా దృఢంగా ఉండటం కూడా సమర్థవంతమైన పోలీసింగ్‌లో కీలక భాగం అని, పోలీసుల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శ్రేయస్సు, సంపూర్ణ సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ, ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ అంత్యత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

వెటర్నరీ కళాశాలలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం





గండిపేట(క్రైమ్ మిర్రర్): రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు రహదారి భద్రత, ప్రమాదాల నివారణ, రోడ్డు వినియోగదారులు పాటించాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. వివిధ పరిస్థితుల్లో రహదారులపై వాహనదారులు ఎలా ప్రవర్తించాలి, ట్రాఫిక్ సైన్ బోర్డులు, రోడ్డు మార్కింగ్స్‌ను ఎలా గుర్తించాలి, వాటిని పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం తమ ప్రాణాల రక్షణతో పాటు ఇతరుల భద్రతకు కూడా ఎంతో అవసరమని సూచించారు. అలాగే మోటారు వాహనాల చట్టం, నిబంధనలు (ఎంవీడీఆర్-2017), ప్రమాదకరమైన డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలు, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా, క్రమశిక్షణతో వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, కళాశాల సిబ్బందిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, సురక్షిత ప్రయాణంపై బాధ్యతాయుతమైన ఆలోచనను కల్పించేందుకు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు కృషి చేశారు.

లాంకో హిల్స్ ఎల్లమ్మ మందిరంలో కార్తీక వనభోజనాలు





గండిపేట(క్రైమ్ మిర్రర్): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లాంకో హిల్స్‌లోని ఎల్లమ్మ మందిరం వద్ద వనభోజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి సుమారు 500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు వద్ద వనభోజనాలు నిర్వహించడం సంప్రదాయంగా విశిష్టతను కలిగి ఉండటంతో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజలు కలిసి వనభోజనాల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించి, అనంతరం సామూహిక భోజనాలు ఏర్పాటు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వనభోజన కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణారెడ్డి, కమ్మ బ్రహ్మాజీ, వాసిరెడ్డి నరేష్ తదితరులు హాజరై నిర్వాహకులను అభినందించారు. మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతను చాటుతూ సందడిగా సాగింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివాహ శుభలేఖ అందజేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.

కుమారుడు సంతోష్ గౌడ్ వివాహానికి హాజరుకావాలని ముఖ్యమంత్రికి ఆహ్వానం.

గండిపేట్, (క్రైమ్ మిరర్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహం సందర్భంగా శుభలేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.



భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో

భారత్ కో జానో క్విజ్ పోటీలు ఘనం

14 పాఠశాలల నుంచి 863 మంది విద్యార్థుల భాగస్వామ్యం.. .. జాతీయ భావాలు, దేశభక్తి పెంపొందించడమే లక్ష్యం





గండిపేట(క్రైమ్ మిర్రర్): విద్యార్థుల్లో భారతదేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను పెంపొందించడమే లక్ష్యంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మణికొండ జిజియాబాయి శాఖ నేతృత్వంలో బుధవారం 'భారత్ కో జానో' క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ మేధోశక్తిని ప్రదర్శించారు. ప్రాథమిక స్థాయి పోటీల్లో జూనియర్స్ విభాగం నుంచి 547 మంది, సీనియర్స్ విభాగం నుంచి 316 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 863 మంది విద్యార్థులు ఈ పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిలో జూనియర్స్ విభాగం నుంచి ప్రథమ స్థానానికి 10 మంది, ద్వితీయ స్థానానికి 14 మంది ఎంపికయ్యారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానానికి 10 మంది, ద్వితీయ స్థానానికి 12 మంది ఎంపికయ్యారు. అనంతరం ఎంపికైన విద్యార్థులతో నిర్వహించిన తుది స్థాయి పోటీల్లో సుమారు 55 మంది పాల్గొని వివిధ అంశాలపై తమ విజ్ఞానాన్ని ప్రదర్శించారు. జూనియర్స్ విభాగంలో ఎస్.వై.వి.ఆర్. ఎక్స్ సీడీ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా, రాయదుర్గంలోని నాగార్జున హైస్కూల్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. సీనియర్స్ విభాగంలో రాయదుర్గంలోని నాగార్జున హైస్కూల్ ప్రథమ స్థానం సాధించగా, గౌతమి టాలెంట్ హైస్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలుగా నిలిచిన పాఠశాలల విద్యార్థులకు నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. పాఠ్యపుస్తకాలకే విద్యార్థుల విజ్ఞానం పరిమితం కాకుండా దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇలాంటి క్విజ్ పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి, పోటీతత్వం, సమయస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు దేశం పట్ల గౌరవం, బాధ్యతను పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ మణికొండ జిజియాబాయి శాఖ అధ్యక్షుడు పెంటా రెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ్, ఫైనాన్స్ సెక్రటరీ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.బి. సతీష్, చీఫ్ ప్యాట్రన్ రాజశేఖర్, చీఫ్ అడ్వైజర్ సతీష్ కుమార్, అడ్వైజర్ అందె లక్ష్మణ్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభుజి, రామచంద్ర, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

చేయూత పత్రాల పంపిణీ సభలో ప్రోటోకాల్ వివాదం... ఉద్రిక్తత

సభ రసాభాస, గందరగోళం

వేదికపైనే పడుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నిరసన





ఎల్బీనగర్ అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్): ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చంపాపేట్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారంనాడు నిర్వహించిన చేయూత పత్రాల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభా వేదికపై మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సభ వేదికపై ఉండడంతో ఇది ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి ఈ సభలోప్రోటోకాల్ పాటించాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచించారు. కానీ ఆయన పట్టి పట్టనటు వ్యవహ రించిన తీరు ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూసంబంధం లేని వ్యక్తులు సైతం కూర్చోవడంపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ విషయమై ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని,అనంతరం తోపులాటకు దారితీసింది.దీంతో తీవ్రఅసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సభా వేదికపైనేపడుకుని నిరసన తెలిపారు. ప్రజాప్రతినిధులప్రోటోకాల్‌ను పాటించాల్సిన అంశంపై సభా వేదికపైనే నిరసనకు దిగడంతో కార్యక్రమంలో ఒక్కసారిగాఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ఏం జరుగుతుందో అని గందరగోళంగా రసాభాసగా తయారైంది. నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారి అనుచరులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేస్తుంటే పోలీసులు పట్టి పట్టినట్లు వ్యవహరించారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీకి సంబంధించిన వ్యక్తులు సభా స్థానంలో ఉండడం విడ్డూరమని ఆయన అన్నారు. ఈ విషయంపై ప్రోటోకాల్ గురించి మాట్లాడితే ఇష్టం వచ్చినట్టు వ్యవహరించార ని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అంటూనే వ్యక్తిగతంగా కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడతాయి ప్రజలే బుద్ధి చెప్తారనిఆయన అన్నారు. చివరికి పోలీసులు ఇరువర్గాలను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. లబ్ధిదారులకు చేయూత పెన్షన్ అందజేశారు.

మోడిఫైడ్ సైలెన్సర్లకు పోలీసుల చెక్.. 200 సైలెన్సర్లు ధ్వంసం

రోడ్డు రోలర్‌తో తొక్కించి శబ్ద కాలుష్యానికి అడ్డుకట్ట

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: డీఎస్పీ సత్యయ్య గౌడ్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18: ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని అధిక శబ్దాలతో రోడ్లపై తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఆకతాయిల ఆగడాలకు సంగారెడ్డి జిల్లా పోలీసులు చెక్ పెట్టారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సుమారు 200 మోడిఫైడ్ సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లను బుధవారం రోడ్డు రోలర్ సహాయంతో తొక్కించి ధ్వంసం చేశారు. ద్విచక్ర వాహనాలకు కంపెనీ అమర్చిన సైలెన్సర్లను తొలగించి, అధిక శబ్దాలు వచ్చే మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపై తిరుగుతున్న వాహనాలను పోలీసులు గుర్తించారు. ఈ తనిఖీల్లో సుమారు 200 వాహనాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి, వాటికి అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యయ్య గౌడ్ మాట్లాడుతూ.. మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని పెద్ద శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం సహించేది లేదని స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను గుర్తించి సైలెన్సర్లను తొలగించడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, రోడ్లపై క్రమశిక్షణ పెంపొందించడం పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, రూరల్ సీఐ నయీముద్దీన్, టౌన్ సీఐ రాము నాయుడు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుల్కచర్ల మండలంలో 587 మందికి నూతన చేయూత పింఛన్ల మంజూరు

లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయ చంద్ర ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 587 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 587 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పిస్తూ, వారి జీవనానికి భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,స్థానిక సర్పంచ్ వారు వాళ్ళ అంజిలయ్య, పంపండి ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో చేయూత పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర అర్హులైన నిరుపేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెన్షన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తూ, వారి జీవనానికి భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, ఎమ్మార్వో రాములు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, సరికొండ వెంకటేష్, బొల్లా వెంకటేష్ నేత, జగదీష్, బస శ్రీనివాస్ నేత, గట్టయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి, అనిల్, ఎల్లప్ప, ఉదయ్, పెంటి, సిద్ధం జగదీష్, శరణమ్మ, పుష్ప, మన్నెమ్మ, రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వట్టినాగులపల్లిలో 16 మందికి వితంతు పెన్షన్ మంజూరు.. సర్టిఫికెట్ల పంపిణీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చేయూత పెన్షన్ల పంపిణీలో భాగంగా వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన 16 మంది మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరయ్యాయి. పెన్షన్ మంజూరు ధ్రువీకరణ పత్రాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పెన్షన్ సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన పూజారి పెంటమ్మతో పాటు మరో 15 మంది మహిళలకు పెన్షన్లు మంజూరు కావడంతో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది. గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, గండిపేట డివిజన్ అధ్యక్షుడు మన్నె నరేందర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. వట్టినాగులపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ ముదిరాజ్, డ్రాగా గ్రూప్ సభ్యురాలు గోలియ గాయత్రి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గడిలా నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని, పెన్షన్ల మంజూరుతో నిరుపేద మహిళలకు కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.



క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

10 గురువారం 19-11-2026

సీవోపీడీపై మెడికవర్ హాస్పిటల్స్ అవగాహన కార్యక్రమం

ముందస్తు గుర్తింపుతో ఊపిరితిత్తుల వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స


చందానగర్‌లో ప్రపంచ సీవోపీడీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18: దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, శ్వాస సంబంధిత సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స అందించాలనే లక్ష్యంతో చందానగర్ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రపంచ సీవోపీడీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీవోపీడీ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు, ఆధునిక వైద్య పరీక్షలు, చికిత్సా విధానాలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కె. రవితేజ మాట్లాడుతూ.. సీవోపీడీ అనేది ఊపిరితిత్తుల్లోని గాలి మార్గాలు క్రమంగా ఇరుకుగా మారడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలిగించే దీర్ఘకాలిక వ్యాధి అని వివరించారు. నెలల తరబడి దగ్గు, ఉదయం వేళల్లో కఫం, మెట్లు ఎక్కినప్పుడు లేదా కొద్దిదూరం నడిచినప్పుడే ఆయాసం, ఛాతీలో బిగుతు, శ్వాస తీసుకునేటప్పుడు గురక వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. రెండు మూడు వారాలకు మించి దగ్గు, ఆయాసం కొనసాగితే పల్మనాలజిస్ట్‌ను సంప్రదించి స్పైరోమెట్రీ వంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ముందస్తు నిర్ధారణతో వ్యాధి తీవ్రతను నియంత్రించి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు. ధూమపానం సీవోపీడీకి ప్రధాన కారణమైనప్పటికీ, పొగతాగని వారిలో కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని డాక్టర్ రవితేజ తెలిపారు. కట్టెల పొయ్యిల పొగ, వాహనాలు, పరిశ్రమల కాలుష్యం, పని ప్రదేశాల్లోని దుమ్ము, రసాయనాల పొగకు ఎక్కువకాలం గురికావడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం దెబ్బతింటుందని వివరించారు. ధూమపానానికి దూరంగా ఉండటం, వైద్యుల సూచన మేరకు ఇన్‌హేలర్లను క్రమం తప్పకుండా ఉపయోగించడం, శ్వాస వ్యాయామాలు చేయడం, ఫ్లూ, న్యుమోనియా టీకాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయాసం ఒక్కసారిగా పెరిగినా, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది కలిగినా వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. ముందస్తు నిర్ధారణ, సరైన చికిత్స, క్రమబద్ధమైన వైద్య పర్యవేక్షణతో సీవోపీడీ వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని, ఈ వ్యాధితో బాధపడుతున్నవారు సైతం మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

శుభకార్యాల్లో సందడి చేసిన మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..!

వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లాలో బుధవారం వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనాయకురాలు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె ఆయా ప్రాంతాల్లోని కల్యాణ మండపాలకు వెళ్లి నూతన వధూవరులను ఆత్మీయంగా పలకరించారు. అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వధూవరుల నూతన దాంపత్య జీవితం ప్రేమానురాగాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అంతేకాకుండా అక్కడకు విచ్చేసిన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నల్లవల్లి రైతుల భూముల పరిరక్షణకై న్యాయ పోరాటానికి అండగా నిలిచిన ఆదర్శ్ రెడ్డి


గుమ్మడిదల, నవంబర్ 18: పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో టీజీఐఐసీ భూసేకరణకు సంబంధించి వ్యవసాయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు తమ భూములను కాపాడుకునేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే ఆర్డర్ పొందారు. రైతుల తరఫున న్యాయపోరాటం కొనసాగించేందుకు అవసరమైన న్యాయవాది ఫీజులను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి గారు అందించి రైతులకు అండగా నిలిచారు. ఆయన అందించిన సహకారంతో రైతులు న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించి భూసేకరణపై స్టే ఉత్తర్వులు పొందారు.

మచ్చ వరలక్ష్మికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి బీసీ నాయకుల డిమాండ్..

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ రేసులో బలంగా వినిపిస్తున్న పేరు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు..







గండిపేట్ (క్రైమ్ మిరర్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో సీనియర్ మహిళా నాయకురాలు, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మచ్చ వరలక్ష్మి పేరు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వ పరిశీలనలో ప్రముఖంగా వినిపిస్తోంది. పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేస్తూ, కష్టకాలంలోనూ కాంగ్రెస్ జెండాను భుజాన మోసిన ఆమెకు శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పించాలనే అభిప్రాయాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. గతంలో సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో పద్మశాలి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మచ్చ వరలక్ష్మికి అవకాశం కల్పిస్తే సామాజిక న్యాయంతోపాటు మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట వేసినట్లవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మచ్చ వరలక్ష్మి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసనలు, ఆందోళనలు, పార్టీ కార్యక్రమాల్లో ముందుండి పనిచేశారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. రాష్ట్రీయ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఆమెకు ఉంది. పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన నాయకురాలిగా ఆమెకు గుర్తింపు ఉంది. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలతోపాటు ఖైరతాబాద్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక, రాజకీయ సమీకరణాలపై దృష్టి సారిస్తున్న తరుణంలో మచ్చ వరలక్ష్మి అభ్యర్థిత్వం ప్రాధాన్యత సంతరించుకుంది. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలిగా, పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందించిన అనుభవజ్ఞురాలిగా ఆమెకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం సముచిత నిర్ణయమవుతుందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన నాయకత్వానికి గుర్తింపు ఇవ్వడం ద్వారా నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు సైతం ప్రోత్సాహం లభిస్తుందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. సామాజిక సమీకరణాలు, మహిళా ప్రాతినిధ్యం, పార్టీ పట్ల విధేయత, రాజకీయ అనుభవం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే మచ్చ వరలక్ష్మి అభ్యర్థిత్వాన్ని అధిష్ఠానం సానుకూలంగా పరిశీలించాలనే ఆకాంక్ష వ్యక్తమవుతోంది. మరి పార్టీ అధిష్ఠానం ఆమె సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తుందా? కాంగ్రెస్ కష్టకాలంలో కష్టపడి పనిచేసిన నాయకురాలికి సముచిత గౌరవం దక్కుతుందా? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహమేహ్రా

స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తుపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ బుధవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.స్టేషన్ పరిసరాలు, ఆవరణ పరిశుభ్రత, పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డుల నిర్వహణ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఎన్డిపిఎస్ కేసులకు సంబంధించి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా ఉంచాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సైబర్ నేరగాళ్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా దొంగతనాల కేసుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, నమోదైన కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి నిందితులను త్వరితగతిన గుర్తించి కేసులను ఛేదించాలని స్పష్టం చేశారు. అలాగే సిసిటిఎన్ఎస్ ఇతర ఆన్‌లైన్ పోలీస్ వ్యవస్థలకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి బాధ్యత, క్రమశిక్షణ పాటించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సమగ్రంగా పరిశీలించి చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించాలని, ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ,పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండ్యా నాయక్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్య ఉపయోగాల గురించి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించారు. చిన్నప్పటినుంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని ఉపాధ్యాయుల గౌరవం మర్యాద ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, అంగన్వాడి టీచర్ అమృతమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికలపైనా కూటమి గురి..

మరోసారి ఆశీర్వదించండి: నాదెండ్ల మనోహర్

23 పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లోనూ మద్దతివ్వాలని విజ్ఞప్తి

యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడమే కూటమి లక్ష్యమని వెల్లడి

పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఎన్డీయే అభ్యర్థుల విజయం కోసం జనసేన శ్రేణుల కృషి



మంగళగిరి, నవంబరు: స్థానిక ఎన్నికల్లో ప్రజలు అందించిన మద్దతును రాబోయే పోరులోనూ కొనసాగించాలని కూటమి నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కూటమి పార్టీల్లో ఉత్సాహాన్ని నింపగా, త్వరలో జరగనున్న మరో 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు పంచాయతీ ఎన్నికలపైనా దృష్టి సారించారు. ఈ ఎన్నికల్లోనూ ఎన్డీయే అభ్యర్థులకు ఓటర్లు అండగా నిలవాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.

ప్రజాతీర్పుతో కూటమిలో ఉత్సాహం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును మరోసారి స్థానిక ఎన్నికల్లోనూ ప్రతిబింబించారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి అభ్యర్థులకు భారీ ఆధిక్యత అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యమని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న పనులు, అమలవుతున్న పథకాల పట్ల ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు.

యువతకు రాజకీయాల్లో అవకాశాలు: రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి పార్టీలు యువతకు ప్రాధాన్యతనిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కొత్త ఆలోచనలు, సేవాభావంతో ముందుకొస్తున్న యువ నాయకులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. యువ ప్రతినిధులను ప్రజలు ఆదరించడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మూడు పార్టీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో పరస్పర సహకారంతో ముందుకు వెళుతున్నాయని వివరించారు.

ఎన్డీయే అభ్యర్థుల కోసం జనసేన శ్రేణులు

కూటమి భాగస్వామ్యాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని నాదెండ్ల తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇచ్చిన సూచనల మేరకు ఎన్డీయే తరఫున బరిలో ఉన్న అభ్యర్థుల విజయానికి జనసేన శ్రేణులు పనిచేస్తున్నాయని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, విధ్వంసకర పరిస్థితులతో ప్రజలు అసంతృప్తికి గురయ్యారని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. రాబోయే 23 పట్టణ స్థానిక సంస్థలతోపాటు పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే ఐక్యతను ప్రదర్శించి కూటమి అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.